WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 198 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 14 జూలై 2025 | వెల : 2-00

## కోట శ్రీనివాసరావుకు చివరి వీడ్కోలు

- మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు
- గత కొంతకాలంగా వయో వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న తుదిశ్వాస విడిచారు.
- సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు



టాలీవుడ్ ఇండస్ట్రీలోనే ఈరోజు ఒక చీకటి రోజు అని చెప్పుకోవచ్చు. ఒక అద్భుత నటుడు ఈ లోకం నుంచి దూరమయ్యారు. విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు నేటి ఉదయం మరణించిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా వయో వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. దీంతో టాలీవుడ్ లో తీవ్ర విషాదం నెలకొంది. సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. లెజెండరీ నటుడు కోట శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన మరణంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన టాలీవుడ్.. కోట అంతిమయాత్రకు తరలివచ్చింది. సినీతారలు, అభిమానుల అశ్రునయనాల మధ్య కోట అంత్యక్రియలు ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసం నుంచి.. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం వరకు చివరియాత్ర కొనసాగింది. కుటుంబసభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కాగా.. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట శ్రీనివాసరావు ఇవాళ ఉదయం తెల్లవారుజామును కన్నుమూశారు. విలక్షణ నటుడి మరణ వార్త విన్న టాలీవుడ్ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. కోట మరణం పట్ల మెగాస్టార్ చిరంజీవి, తనికెళ్ల భరణి, బాబు మోహన్, బ్రహ్మానందం సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు - మిగతా3లో



## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ

- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ
- రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే
- ఇటీవల జరిగిన మంత్రిమండలి భేటీలో పునరుద్ధరణకు ఆమోదం

స్వర్ణసాగరం అమరావతి

రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మంత్రిమండలి - మిగతా3లో

## సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.
- అమరావతితోపాటు వివిధ జిల్లాలు, తీర ప్రాంత అభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు
- ఆ క్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులతోపాటు ఉన్నతాధికారుల బృందం జులై 26 నుంచి 30 వరకూ సింగపూర్‌లో పర్యటించనుంది.
- సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో ఈ బృందం సమావేశం కానుంది.



స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఏపీ రాజధాని అమరావతితోపాటు వివిధ జిల్లాలు, తీర ప్రాంత అభివృద్ధి కోసం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులతోపాటు ఉన్నతాధికారుల బృందం జులై 26 నుంచి 30 వరకూ సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ బృందంలో మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్‌తోపాటు ఉన్నతాధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్, కార్తికేయ మిశ్రా, కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి సాయికాంత్ వర్మ ఉన్నారు. సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో ఈ బృందం సమావేశం కానుంది. - మిగతా3లో



## అధిక ఉప్పు.. ఆరోగ్యానికి నిప్పు

- మోతాదుకు మించి వినియోగం
- ప్రతికూల ఫలితాలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి
- హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారిలో మరింత ముప్పు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అధ్యయనం



## ఆర్పీఎఫ్ తొలి మహిళా సారథిగా సోనాలి మిశ్రా

- జూలై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ స్థానంలో ఆమె ఈ పదవిని చేపడుతున్నారు
- సోనాలి మిశ్రాను ఈ పదవిలో నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ అధికారికంగా ఆమోదం
- సిబ్బంది మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం 2026, అక్టోబర్ 31 వరకూ అంటే పదవీ విరమణ చేసే వరకు సోనాలి మిశ్రా ఈ పదవిలో కొనసాగనున్నారు.



## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

- సీఎం నీతీశ్ కుమార్
- మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు
- నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన
- 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం
- గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయింది

## ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ.. టీడీపీ నేతలకు పోలీసుల వత్తాసు



- 'రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది
- శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వం పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు
- ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. ఏపీలో ప్రజాస్వామ్యం లేదు.
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నాగమల్లేశ్వరరావుపై హత్యాయత్నం చేశారు.

స్వర్ణసాగరం గుంటూరు

ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోందన్నారు. టీడీపీ నేతలు దాడులు చేస్తే పోలీసులే ప్రొటెక్ట్ ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వం పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు. ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. - మిగతా3లో



## జగన్, పేర్నినానికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

- మంత్రి కొల్లు రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్
- బీసీ మహిళను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో కుట్రకు పేర్నినాని పాల్పడుతున్నారని మండిపడ్డారు
- రాక్షస మూకలకు రాక్షస ఆలోచనలే వస్తాయని జగన్, పేర్నినాని మరోసారి నిరూపించారు
- మాజీ మంత్రి వివేకా హత్యలో జగన్‌పై ఆరోపణలు వచ్చాయి
- వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి వేటు అని ఆయన కుమార్తె తేల్చింది



## కేరళ సీఎం నివాసానికి బాంబు బెదిరింపు!

- గుర్తుతెలియని వ్యక్తులు తంపనూరు పోలీస్ స్టేషన్‌కు మెయిల్
- క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయని ఆ ఈ-మెయిల్
- తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారు.

# పగలే చంపండని చెబుతా



**బాబూ.. 76 ఏళ్లు వచ్చాయ్..ఇంకా ఎంత కాలం ఉంటావ్**

**ఏరా పీకే.. సిగ్గుపెట్టలేదా దేవుడు**

**సీఎం, డిప్యూటీ సీఎంపై పేర్ని నాని అసభ్య వ్యాఖ్యలు**

**పెడనలో మళ్లీ పేట్రేగిన మాజీ మంత్రి**

అమరావతి :

'నరకండి అని చెబితే చీకట్లో ఎందుకు చెయ్యమని చెబుతాను.. పగలే చెయ్యమని చెబుతా..' అంటూ మాజీ మంత్రి పేర్ని నాని మరోసారి పేట్రేగిపోయారు. ఆదివారం పెడనలో వైసీపీ నిర్వహించిన 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ' సమావేశంలో ఆయన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో పవన్, లోకేశ్ ఆయా సభల్లో ప్రసంగించిన వీడియోలను ప్రదర్శించి.. కూటమి నేతలనుద్దేశించి అరేయ్.. ఒరేయ్ అంటూ అనుచితంగా మాట్లాడారు. 'నీకు 76 ఏళ్లు వచ్చాయి.. ఇంకెంతకాలం ఉంటావు చంద్రబాబూ! జగన్‌ను, వైసీపీని భూస్థాపితం చేస్తాడంట! ఏరా పీకే (పవన్ కల్యాణ్..) నిన్నే రా.. సిగ్గుపెట్టలేదా దేవుడు మీకు? మాట మీద నిలబడవా లోకేశ్! ఐదు నెలలు జైలులో వంశీ ఉన్నాడుగా.. జైలుకి వెళ్లి ఉచ్చ పోయించావా? ఎవడొస్తాడో రండిరా.. మూడు నెలల్లో ఆరోగ్యం బాగు చేసుకుని మా వాడు (కొడాలి నాని) వస్తున్నాడు. మిమ్మల్ని కట్‌డ్రాయర్ మీద నిలబెట్టి ఉరికిచ్చి కొడతాడు. అరేయ్.. నేను చంపేయండని అనలేదురా. అనాలనుకుంటే పట్టపగలే అంటాను. చంద్రబాబు రోజులు లెక్కపెట్టుకోమని చెప్పాడు కదా! జగన్ అంతు చూడడం నీ తరమా, నీ కొడుకు తరమా? బందరులో ఒక మంత్రి ఉన్నాడు. బెజవాడ వెళ్లి ఇష్టారాజ్యాంగా నన్ను తిడతాడు. దిక్కుమాలిన నీ మంత్రి పదవిని కాపాడుకోవడం కోసం.. ఆడపిల్ల(జడ్పీ చైర్‌పర్సన్ హారిక)ను కూడా తిడుతున్నావ్. సొల్లు రవీంద్రా.. నువ్వు అన్నం తినడం లేదు. బ్రాందీ షాపులో రూపాయి తింటున్నావ్. చేపల మార్కెట్‌లో సొంత అన్న కొడుకుల్ని మోసం చేసి స్థలం దొబ్బేశావు. 2024 మేలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో నీ ఆస్తి కోటి రూపాయలు కూడా లేదు. మరి రెండు కోట్లు ఎక్కడివి? అన్నం తింటున్నావా డబ్బు తింటున్నావా? అధికారంలోకి వచ్చాక అతడి సంగతి ప్రత్యేకంగా చూస్తాం' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రవీంద్ర బందరులో స్థలాలు ఆక్రమించుకుని పెద్ద భవంతి కడుతున్నాడని.. మద్యం దుకాణాలు, ఇసుక రేవుల నుంచి ముడుపులు తింటున్నాడని.. బందరు కోటలో 9 ఎకరాలు ఆక్రమించుకుని ఐస్‌ఫ్యాక్టరీ కడుతున్నాడని.. కృత్తివెన్నులో 45 ఎకరాలు భూమిని ఆక్రమించేశాడని ఆరోపించారు. స్పీకర్ పదవికి కూడా విలువ ఇవ్వకుండా అయ్యన్నపాత్రుడిని 'ముసలి నాయాలు' అని పేర్ని దూషించారు.

# కాంగ్రెస్ కీలక సమావేశానికి సోనియా పిలుపు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజిక్ గ్రూప్ సమావేశం ఈనెల 15న జరుగనుంది. దీనికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షత వహించనున్నారు. సోనియాగాంధీ తన నివాసమైన 10, జన్‌పథ్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గొనున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈసారి అధికార, విపక్షా పార్టీల మధ్య వాడివేడిగా జరిగే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ చేపట్టడంపై తీవ్ర ఆందోళన చేస్తున్న విపక్షాలు ఈ అంశాన్ని ఉభయసభల్లోనూ ప్రస్తావించే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తరువాత జరుగుతున్న తొలి సమావేశాలు కావడంతో ఈ అంశాలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని కాంగ్రెస్ భావిస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21న ప్రారంభమై ఆగస్టు 21తో ముగియనున్నాయి. తొలుత ఆగస్టు 12తో సమావేశాలు ముగుస్తాయని ప్రకటించినప్పటికీ ఆ తర్వాత మరో వారం రోజులు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయించింది. దీంతో లెజిస్లేటివ్ ఎజెండా ఎక్కువగానే ఉండచ్చని తెలుస్తోంది. ఆటమిక్ ఎనర్జీ రంగంలో ప్రైవేటురంగానికి మార్గం సుగమం చేసే కీలక చట్టాన్ని ఈ సమావేశాల్లో తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది.

# స్వగ్రామానికి చేరిన రాయుడు మృతదేహం

## రిమాండ్‌కు వినుత దంపతులు

స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి



జనసేన కార్యకర్త, వినుత దంపతుల వ్యక్తిగత సహాయకుడు రాయుడు అలియాస్ శ్రీనివాసులు మృతదేహం ఆదివారం స్వగ్రామమైన శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని బొక్కిసంపాలెం గ్రామానికి చేరుకుంది. రాయుడి హత్య కేసులో నిందితులుగా ఉన్న జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు, మరో ముగ్గురు నిందితులు ప్రస్తుతం చెన్నై లోని పులాల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. కాగా రాయుడు ఆదివారం ఉదయం బొక్కిసంపాలెంకు చేరుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి. రాయుడి సోదరి లేరా లేరా శ్రీనివాస్ అంటూ..నాకు నువ్వు తప్ప ఇంకెవరు ఉన్నారు రా అంటూ.. రోధించడం చూపరులను కంటతడి పెట్టించింది.

**రాయుడి హత్యలో రాజకీయ కోణం!**

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనగా మారిన జనసేన కార్యకర్త రాయుడు హత్య కేసులో రాజకీయ కోణం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తొలుత ఈ హత్య వినుత దంపతుల వ్యక్తిగత వ్యవహారాల కారణంగానే జరిగిందని అనుకున్నారు. కానీ రాయుడి రాయుడి హత్యోదంతం బయటపడ్డ శనివారం నాడే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి విచారం వ్యక్తం చేశారు. ఈ హత్యకు రాజకీయాలు పూలమొద్దని సూచించారు. అయితే రాయుడి హత్య కేసులో నిందితులుగా ఉండి పులాల్ జైలుకు రిమాండ్ ఖైదీలుగా వెళ్తున్న క్రమంలో వినుత దంపతులు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఒక మహిళను రాజకీయంగా ఎదగనీయకుండా అణగదొక్కే క్రమంలో కొందరు నీచ రాజకీయాలు చేస్తున్నారనీ, తాను బయటకు వచ్చాక వారి సంగతి తెలుస్తానంటూ వినుత హెచ్చరించారు. వినుత భర్త చంద్రబాబు ఏకంగా బొజ్జల సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేయడం రాయుడు హత్యలో రాజకీయ కోణాలు ఉన్నాయనిడానికి బలాన్ని చేకూరుస్తున్నాయి. ఏది ఏమైనా పోలీసుల విచారణలో అన్ని విషయాలు తేలనున్నాయి.

# భారత్‌తో బంధంలో ఓ సమస్య..దలైలామా వారసుడి ఎంపిక



**దిల్లీ:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయం చైనా భారత్ సంబంధాలలో ఓ సమస్యగా మారిందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని కొందరు వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. భారత విదేశాంగ నిపుణులు టిబెట్‌కు సంబంధించిన సమస్యల సున్నితత్వాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. దలైలామా పునర్జన్మ, వారసత్వం పూర్తిగా చైనా అంతర్గత వ్యవహారమని..ఇందులో భారత్ కల్పించుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ చైనాలో తొలిసారి పర్యటించనున్నట్లు ఇటీవల ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యితో జైశంకర్ బీజింగ్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముందని తెలిపాయి. ఈ నేపథ్యంలో చైనా రాయబార కార్యాలయం నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం. దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో టిబెట్ బౌద్ధగురువు దలైలామాకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల మాట్లాడుతూ..చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని పేర్కొన్నారు.అది భారత్‌లో కూడా కావచ్చని వ్యాఖ్యానించారు. తన వారసత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు. అనంతరం దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల దలైలామా పుట్టిన రోజు వేడుకలకు హాజరైన భారత కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ..15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టం చేశారు

## ఆర్పీఎఫ్ తొలి మహిళా సారథిగా సోనాలి మిశ్రా



**న్యూఢిల్లీ:** మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారు. భారత సైన్యంలోనూ ప్రవేశించి, తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు సీనియర్ ఐపీఎస్ అధికారిణి సోనాలి మిశ్రా.. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా నియమితు లయ్యారు. జూలై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ స్థానంలో ఆమె ఈ పదవిని చేపడుతున్నారు. సోనాలి మిశ్రాను ఈ పదవిలో నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ అధికారికంగా ఆమోదం తెలిపింది. సిబ్బంది మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం 2026, అక్టోబర్ 31 వరకూ అంటే పదవీ విరమణ చేసే వరకు సోనాలి మిశ్రా ఈ పదవిలో కొనసాగనున్నారు. రైల్వే ఆస్తులను కాపాడటం, ప్రయాణికుల భద్రత తదితర విధులతో పాటు, వాటి బాధ్యతలను అధికారులకు అప్పగించే విషయంలో ఆర్పీఎఫ్‌కు సోనాలీ మిశ్రా తొలి మహిళా అధికారిగా విధులు నిర్వహించనున్నారు. సోనాలి మిశ్రా మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 1993 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారిణి. ఆమె ప్రస్తుతం మధ్యప్రదేశ్ పోలీసు విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ (సెలక్షన్)గా పనిచేస్తున్నారు. కాగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)1957లో పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటయ్యింది. దీనికి 1985, సెప్టెంబర్ 20న యూనియన్ సాయుధ దళం హోదా ఇచ్చారు. 2021 జూలైలో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఏర్పాటుకు నాయకత్వం వహించిన మొదటి మహిళా కమాండర్‌గా సోనాలి మిశ్రా పేరొందారు.

## కేరళ సీఎం నివాసానికి బాంబు బెదిరింపు!



కేరళ సీఎం పినరయి విజయన్ అధికారిక నివాసానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. గుర్తుతెలియని వ్యక్తులు తంపనూరు పోలీస్ స్టేషన్‌కు మెయిల్ పంపారు. క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయని ఆ ఈ-మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో సీఎం నివాసంలోని సెక్యూరిటీ సిబ్బంది పోలీసులు అప్రమత్తమయ్యారు. విస్తృతంగా తనిఖీలు చేసి అది ఫేక్ ఈ-మెయిల్‌గా తేల్చారు. బాంబు బెదిరింపు మెయిల్ రాగానే అధికారులు ముఖ్యమంత్రి నివాసాన్ని డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కానీ ఎలాంటి బాంబు జాడ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బెదిరింపు మెయిల్‌కు, తాజాగా వచ్చిన బెదిరింపు మెయిల్‌కు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు



**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు. " ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

## ఇద్దరు పనికిరాని బీజేపీ డిప్యూటీ సీఎంలు ఏం చేస్తున్నారు..? : తేజస్వి యాదవ్



ప్రముఖ వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనను మరువకముందే బీహార్ రాజధాని పట్నాలో మరో వ్యక్తి హత్యకు గురికావడంపై.. ప్రతిపక్ష నాయకుడు, ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా..? అని ప్రశ్నించారు. వరుస హత్యలు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. 'వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనను మరువకముందే పట్నాలో ఇప్పుడు బీజేపీ నేత హత్యకు గురయ్యారు. దీనిపై ఏం చెప్తారు.. ఎవరికి చెప్తారు..? అసలు రాష్ట్రంలోని ఎన్డీఏ సర్కారులో ఏ ఒక్కరైనా నిజం తెలుసుకోవడానికి, తప్పులు ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారా..?' అని తేజస్వి ప్రశ్నించారు. సీఎం ఆరోగ్యం గురించి అందరికీ తెలుసని, కానీ ఇద్దరు పనికిరాని బీజేపీ డిప్యూటీ సీఎంలు ఏం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ..

# టీడీపీ నేతలకు పోలీసుల వత్తాసు

-మొదటిపేజీ తరువాయి

ఏపీలో ప్రజాస్వామ్యం లేదు. టీడీపీ నేతలు దాడులు చేస్తే పోలీసులే ప్రొటెక్ట్ ఇస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నాగమల్లేశ్వరరావుపై హత్యాయత్నం చేశారు. నాగమల్లేశ్వరరావు ప్రాణాలతో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్పంచ్ నాగమల్లేశ్వరావు కోలుకుంటారని ఆశిస్తున్నాను. మృత్యుంజయుడిగా బయటకు వస్తాడని భావిస్తున్నాను. నాగమల్లేశ్వరరావు పైన జరిగిన దాడి రాజకీయపరమైన హత్యాయత్నం. దాడికి సంబంధించిన సీసీ కెమెరా విజువల్స్ భయానకంగా ఉన్నాయి. అంబటి మురళి పైనే కేసు నమోదు చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. దాడికి రెచ్చగొట్టేలా మాట్లాడిన ధూళిపాళ్లపై కేసు పెట్టలేదు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. వైఎస్సార్‌సీపీ నేతల పైనే దాడులు చేయమని నేరుగా చెబుతున్నారు. నాగమల్లేశ్వరావుపై దాడి చేసిన నిందితులకు సన్మానం చేసినా చేస్తారు. పెదకూరపాడు మాజీ ఎంపీపీని ఏడాది క్రితం దారుణంగా కొట్టారు. నెల్లూరులో ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదు. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేస్తే చర్యలేవి?. గుడివాడలో జడ్పీ చైర్‌పర్సన్‌పైన దాడి జరుగుతుంటే పోలీసులు అక్కడే ఉన్నాడు అడ్డుకోలేదు. ప్రజాస్వామ్యయుతమైన హక్కులను



వైఎస్సార్‌సీపీ నేతల్ని వినియోగించుకోనివ్వడం లేదు. రాష్ట్రం పోలీస్ రాజ్యంగా మారిపోయింది. వైఎస్ జగన్ ఇప్పటివరకూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు. జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల్లో కేసులు నమోదు చేస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే మామిడి యార్డు మూసివేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో నడుస్తున్న పోలీసు రాజ్యం ఇది. ఎన్నికల్లో తీర్పు ఇవ్వాల్సింది ప్రజలే. అందుకే ప్రజలకు చెబుతున్నాం. వైఎస్సార్‌సీపీని చంద్రబాబు దుర్మార్గంగా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. మా పార్టీ నాయకుల్ని, కార్యకర్తలని మానసికంగా వేధిస్తున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తే జగన్ ఎందుకు బయటకొస్తారు. మిర్చి రైతుల కంట కన్నీరు కారుతుంది. ప్రైవేటు కేసు వేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ప్రాణాలతో పోరాడుతున్నాడు నాగ మల్లేశ్వరరావు ని పరామర్శించిన సజ్జల**

రైతులు పైన రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని ఎస్పీ అంటున్నాడు. ఆయన పోలీసా లేక రాజకీయనాయకుడా?. ఈ రాష్ట్రంలో ఎమర్జెన్సీ ఏమైనా విధించారా అంటే అది లేదు. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన కొద్దీ మేము రాటు తేలేలా చంద్రబాబు చేస్తున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలను పట్టించుకోలేదు. అందుకే ఆయనొస్తే పది మంది బయటకు రావటం లేదు. వ్యవస్థల్ని మేనేజ్ చేయడం చంద్రబాబుకు అలవాటు. ప్రజల గురించి ఆలోచించడం జగన్‌కు అలవాటు. అందుకే జగన్ పర్యటనలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. టీడీపీ నేతలు బరితెగించి దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదు. దాడులపై వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేస్తే ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో ఏ వర్గం సంతృప్తిగా లేదు. మామిడి, పొగాకు, మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు' అని చెప్పుకొచ్చారు.

# సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనతోపాటు భవిష్యత్ సాంకేతికతను అంది పుచ్చుకోవడం తదితర అంశాలపై చంద్రబాబు సారథ్యంలోని ఈ బృందం.. సింగపూర్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో చర్చించనుంది. ఈ పర్యటన వివరాలను తెలుపుతూ.. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. దీంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. అదే సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాష్ట్ర రాజధానిగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, వెలగపూడి తదితర 29 గ్రామాలను రాజధాని ప్రాంతంగా ఎంపిక చేసింది. ఈ ప్రాంతానికి రాజధాని అమరావతిగా పేరు పెట్టారు. ఈ రాజధాని నిర్మాణం కోసం అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు.. నాటి సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు సైతం చేసుకున్నారు. అనంతరం 2019లో



జరిగిన ఎన్నికల్లో వైసీపీని ప్రజలు గెలిపించారు. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే అంతకుముందు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్.. రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించారు. అది కూడా అసెంబ్లీ సాక్షిగా. కానీ సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట, మడం రెండూ తిప్పేశారు. దీంతో ఏపీకి మూడు రాజధానులంటూ అదే అసెంబ్లీ సాక్షిగా కీలక ప్రకటన చేశారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేశారు. జగన్ ప్రకటనతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేపట్టారు. దాదాపు కొన్ని నెలల పాటు వారు ఈ విధంగా చేశారు. వీరిపై నాటి జగన్ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. ఇంతలో 2024లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కూటమికి ఏపీ ఓటర్ పట్టం కట్టారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభమయ్యాయి. అలాంటి వేళ.. సీఎం చంద్రబాబు నాయుడు తన కేబినెట్ సహచరులతోపాటు ఉన్నతాధికార ప్రతినిధి బృందంతో సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన ముగించుకుని జులై 30న తిరిగి అమరావతికి రానున్నారు

# బాండ్లు.. బాబు, పవన్ మోసం ప్రజలకు తెలియాలి

చిత్తూరు: ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది అని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతీ గ్రామానికి తీసుకుని వెళ్ళాలి అని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు మున్సిపాలిటీ, పుంగనూరు, చౌడేపల్లె, సోమల మండలాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత, వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ..'చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ మాత్రమే కాకుండా 143 హామీలు ఇచ్చారు. ప్రతీ ఇంటికి ఇంత ఇస్తాం.. అంత ఇస్తాం అని టీడీపీ ప్రచారం చేసింది. వాటితో పాటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్



సంతకాలు పెట్టి బాండ్లు ఇచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతీ గ్రామానికి తీసుకుని వెళ్ళాలి. ప్రతీ ఇంటికి వీరి మోసాలు తెలియాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారు. కరోనా సమయంలో కూడా ఎక్కడా వైఎస్ జగన్ వెనకడుగు వేయలేదు. కానీ, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు చెడ్డ పేరు తెచ్చుకుంది. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది. గతంలో రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు మద్యపాన నిషేధాన్ని ఎత్తేశారు. కరెంట్ ఛార్జీలు పెంచమని రామారావు హామీ ఇస్తే.. ఆ మాటను కూడా తుంగలో తొక్కి ఐదుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. 2014లో కూడా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ ఇచ్చిన హామీలు పక్కన పెడుతున్నారు. తల్లికి వందనానికి 13వేల కోట్లు అవసరమైతే కేవలం ఎనిమిది వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. ఇక ఉచిత బస్సు అని చెప్పి అది స్థానికంగా మాత్రమే అని మెలికలు పెట్టారు.. అది కూడా ఇంకా అమలు కాలేదు. ఇవన్నీ కూడా మీరు ప్రజలకు గ్రామ గ్రామానా వివరించాలి' అని పిలుపునిచ్చారు.

# కోట శ్రీనివాసరావుకు చివరి వీడ్కోలు

-మొదటిపేజీ తరువాయి

చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసంలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో కోట అంతిమ సంస్కారాలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి. కోట ఇక తిరిగిరారు అన్న విషయాన్నీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. వీడ్కోలు.. నేస్తమా అంటూ కోటకు నివాళులు అర్పిస్తున్నారు.


**కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం**

టాలీవుడ్ ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని, ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞగా ఆయన గుర్తిండిపోతారని మోదీ కొనియాడారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి.' అని 'ఎక్స్' ఖాతా ద్వారా సంతాపం తెలిపారు.

**పాత్ర ఏదైనా కోట మాత్రమే చేయగలరు**



'గణేష్'



'మనీ'

టాలీవుడ్ విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతికి చిరంజీవి ()సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు అయన ట్వీట్ చేశారు. మరికొద్ది సేపట్లో చిరు కోట ఇంటికి చేరుకోనున్నారు. 'లెజెండరీ యాక్టర్ , బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాస రావు గారు ఇక లేరు అనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' చిత్రం తో ఆయన నేను ఒకే సారి సినిమా కెరీర్ ప్రారంభించాము. ఆ తరువాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలి తో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు కోట. కామెడీ విలన్, అయినా సీరియస్ విలన్ అయినా, సపోర్టింగ్ క్యారక్టర్ అయినా, ఆయన పోషించిన ప్రతి పాత్ర ఆయన మాత్రమే చేయగలడు అన్నంత గొప్పగా నటించారు. కొన్నేళ్ల క్రితం ఆయన కుటుంబం లో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మానసికంగా ఎంతగానో కుంగదీసింది. కోట శ్రీనివాస రావు లాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమ కి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకి, శ్రేయోభిలాషులకి, అభిమానులకి, నా ప్రగాఢ సంతాపం తెలియ చేస్తున్నాను' అన్నారు.



**ఆ ఘనత ఆయనకే దక్కుతుంది: నందమూరి బాలకృష్ణ**

కోట శ్రీనివాసరావు గారి మృతి పట్ల నందమూరి బాల కృష్ణ సంతాపం తెలియజేశారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తన విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారు. ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. 1999లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ప్రజాసేవతోనూ మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కోట శ్రీనివాసరావు గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అన్నారు.

## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ



-మొదటిపేజీ తరువాయి

భేటీలో పునరుద్ధరణకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలోనే రాజధాని నిర్మాణంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పింఛన్లను మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తించారు. మరోవైపు నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.524.70 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా పరమైన అనుమతులు ఇచ్చింది. 18 టవర్లలో 432 అపార్ట్‌మెంట్ యూనిట్ల నిర్మాణం జరుగుతోంది.

## జగన్, పేర్నినానికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు..

**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పేర్నినానిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మహిళను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో కుట్రకు పేర్నినాని పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక కారును వదిలేశామని తెలిపారు. కానీ తర్వాత ఆమె కావాలని వెనక్కి వచ్చి పోలీసులపై, తెలుగుదేశం నాయకుల గురించి అభ్యంత రకరంగా మాట్లాడారని స్థానికులే చెబుతున్నారని అన్నారు. జగన్, పేర్ని నానిలాంటి నెత్తుటి రాజకీయాలు చేసే వ్యక్తులకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని విమర్శించారు మంత్రి కొల్లు రవీంద్ర. రాక్షస మూకలకు రాక్షస ఆలోచనలే వస్తాయని జగన్, పేర్నినాని మరోసారి నిరూపించారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మాజీ మంత్రి వివేకా హత్యలో జగన్‌పై ఆరోపణలు వచ్చాయని అన్నారు. వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి వేటు అని ఆయన కుమార్తె తేల్చిందని గుర్తుచేశారు. జగన్ ప్రతి విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీ సభ పెట్టుకోవాలనుకున్నావ్. పెట్టుకో..... అంతే గానీ ఆ సభను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో రక్తం పారిస్తానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని జగన్, పేర్నినానిని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

**పేర్నినాని రెచ్చగొడుతున్నారు: ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్**

బావ కళ్లల్లో ఆనందం చూడాలని ఆ నాడు మొద్దు శ్రీను పరిటాల రవిని చంపితే... ఇప్పుడు జగన్ రెడ్డి కళల్లో ఆనందం చూడాలని పేర్ని నాని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) కృష్ణప్రసాద్ అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాగేనా మాట్లాడేదని ప్రశ్నించారు. పేర్ని నాని పేదల బియ్యం దోచుకున్నారని ఆరోపించారు. చీకటిలో చంపేయండి... నరికేయండి అని వైసీపీ కార్యకర్తలను పేర్ని నాని రెచ్చగొడుతున్నారని ఫైర్ అయ్యారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్. పేర్ని నాని ఎవరిని చంపుతారు.. టీడీపీ కార్యకర్తలనా? అని నిలదీశారు. గత వైసీపీ పాలనలో హింస రాజకీయం చేశారని... ఇప్పుడు అలానే చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ సైకో పాలన చూసి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని... అయినా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఏపీలో హింసను ప్రేరేపించేలా పేర్ని నాని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంపై బురద జల్లాలని పేర్ని నాని విశ్వప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బలిజ పెద్దలకు సత్కారం



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

కాపు, తెలగ, బలిజ రిజర్వేషన్ కోసం శ్రీకాళహస్తి నుంచి అమరావతికి పాదయాత్ర చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ బలిజ పెద్దలకు ఆదివారం ఘన సత్కారం చేశారు. రద్దు చేసిన బలిజ రిజర్వేషన్లు మళ్లీ అమలు చేయాలంటూ సాన ప్రసాద్, దండి రాఘవయ్య, ముఖ్యం వెంకట్రామయ్యలు సుమారు 858 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అమరావతి చేరుకున్నారు. తిరిగి ఆదివారం శ్రీకాళహస్తికి చేరుకోవడంతో వారిని స్థానిక కాపు నేతలు శ్రీహరి కళ్యాణమండపంలో ఘనంగా సత్కరించారు. సిద్ధులు ప్రసాద్, అంజూరు శ్రీనివాసులు, ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణయ్య, పసుపులేటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి, నలుగురికి గాయాలు



స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

ముందు వెళుతున్న లారీని కారు అధిగమించబోయి వెనుక నుంచి ఢీ కొట్టిన సంఘటనలో ఓ యువకుడు దుర్మరణం చెందగా, ఇంకో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి మదనపల్లి – నాయుడుపేట జాతీయ రహదారి స్వర్ణముఖి నది వంతెనపై చోటు చేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు.. తిరుపతి జిల్లా చిలకూరు మండలం తూర్పు కనుపూరుకు చెందిన మనోజ్ కృష్ణ, బాల సాయి స్నేహితులు. వీరు మరో ముగ్గురు స్నేహితులను కలుపుకొని శనివారం రాత్రి కారులో తిరుమల దర్శనార్థం బయలుదేరారు. ఈ క్రమంలో శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది వంతెన పై ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి వెనుక నుంచి ఢీ కొట్టారు. ఈ సంఘటనలో కారు ఎడమవైపు ముందు భాగంలో కూర్చున్న మనోజ్ కృష్ణ(22) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్నేహితులు బాల సాయి, అజయ్, అభిలాష్, పవన్‌లకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. మృతుడు మనోజ్ కృష్ణ తూర్పు కనుపూరుకు చెందిన రాజేంద్ర, రామసుబ్బమ్మల చిన్న కుమారుడు. అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి వ్యవసాయ పనుల్లో చేదోడువాదోడుగా ఉన్నాడు. స్నేహితులతో కలిసి కోటకు వెళ్ళొస్తానంటూ ఇంట్లో అబద్ధం చెప్పి తిరుమల వెళ్తుండగా మార్గమధ్యంలో ఈ ఘటన జరిగింది. టూ టౌన్ పోలీసులు మనోజ్ కృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

# పొయ్యి ఎస్టీ కాలనీలో టీడీపీ సీనియర్ నాయకుల సుపరిపాలన కార్యక్రమం

స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి సూచనలతో, తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీలోని గాప చేను ఎస్టీ కాలనీలో టీడీపీ సీనియర్ నాయకులు సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు, మాజీ ఆయకట్టు అధ్యక్షులు ఉన్నం గోవర్ధన్ నాయుడు, మాజీ ఎంపీటీసీ బత్తల విజయ్ కుమార్ నాయుడు, యువత





నాయకుడు ధీరజ్ చౌదరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, భాను, ఎస్సీ సెల్ నాయకులు గంధం శ్రీనివాసులు, ఎస్టీ సెల్ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి మద్దతుగా ప్రజలకు నూతన ఆశలు కలిగించిందన్నారు. పలు రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు. గ్రామస్థులు సైతం పెద్ద ఎత్తున పాల్గొని నాయకులను అభినందించారు.

# దేశానికి అన్నం పెట్టే రైతులను ఆడుకోండి

## యూరియా కొరత నివారించండి

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 13

నెల్లూరు జిల్లా లో వరి సాగు విస్తారం గా జరుగుతుంది. రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సప్లయ్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వ్యవసాయ అధికారులు జిల్లా అవసరాలకు తగ్గట్టుగా ముందస్తు ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని సిపిఎం పార్టీ టి పి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మహిళా సంఘం మండల అధ్యక్షురాలు కందిపాటి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి అన్నారు. ప్రభుత్వం రెండో పంట కింద 3,50,000 ఎకరాలను సాగు నీరు అందిస్తామని తెలిపారు. దాంతో జిల్లా రైతులు సంతోషించి వరి పంటను సాగు చేసేందుకు పూనుకొన్నారు. ఇప్పటికే సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి చేసుకున్నారు. మరో రెండు లక్షల ఎకరాల్లో నారు యాతులకు సిద్ధంగా ఉన్నారు. ఈ సమయంలో భూమికి కావలసిన యూరియా తో పాటుగా కాంప్లెక్స్ ఎరువులు అవసరం. కానీ రైతులకు డిమాండ్ తగ్గట్టుగా ఎరువులు దుకాణాల్లో రసాయనిక ఎరువులు అందుబాటులో లేక అరకొ రాగా వస్తున్న యురి యాకి రైతులు రోజుల తరబడి క్యూలైన్లో ఉండాల్సి వస్తుంది. ప్రభుత్వం వారు ఇచ్చే ఒకటి రెండు యూరియా కట్టలతో ఏ విధంగా పంట సాగు చేయాలో తెలియక రైతులు ఆందోళనలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సకాలంలో రసాయనికి ఎరువులు అందించాలని వారు కోరారు. అనంతరం 14వ తేదీ సోమవారం అనగా రేపు ఉదయం 10 గంటలకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద యూరియా కోసం జరుగు ధర్నాను జయప్రదం చేయాలని టి పి గూడూరు మండలం నుంచి రైతుల అధిక సంఖ్యలో ఆ యొక్క ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# ప్రకాష్ రాజ్ పవన్ కళ్యాణ్ మీద చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఏపీ శివయ్య

ఐరాల, జులై 13 స్వర్ణ సాగరం



ఐరాల మండలం నటుడు ప్రకాష్ రాజ్ పవన్ కళ్యాణ్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపి శివయ్య . ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఉపముఖ్యమంత్రి పదవికి వన్నెతెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన్ని విమర్శించే స్థాయి ,అర్హత ప్రకాష్ రాజ్ కి లేకపోయినప్పటికీ పబ్లిసిటీ కోసం ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఏపీ శివయ్య తెలిపారు. పవన్ కళ్యాణ్ నిజాయితీ ,నిబద్ధత, సమాజం పట్ల చిత్తశుద్ధి గురించి మన్యంప్రాంత ప్రజలను అడిగితే తెలుస్తుందని ఆకాశం మీద ఉమ్మేస్తే మొఖం మీద పడుతుందని ప్రకాష్ రాజ్ గుర్తించాలని హితువు పలికారు.దేశంలో దక్షిణాది రాష్ట్రాల మినహా అన్ని ప్రాంతాల్లో హిందీ మాట్లాడే వారు ఉన్నారని అటువంటప్పుడు ఆ భాషను నేర్చుకోవడం లేదా నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను పవన్ కళ్యాణ్ చెప్పడంలో తప్పు ఏంటి అని నిలదీశారు. ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన ఈ ఆధునిక యుగంలో మన దేశంలో అత్యధిక ప్రాశస్త్యం కలిగిన భాషల్లో ఒకటి అయినటువంటి హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి అని చెప్పడాన్ని ప్రకాష్ తప్పు పట్టడం బాధాకరమని తెలిపారు. ప్రజలలో తమ పేరును చర్చలో ఉంచాలని తాపత్రయం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ రకంగానే పవన్ కళ్యాణ్ ని అనవసరంగా దూషించడం పరిపాటి అయిందని అలాంటి వారికి జన సైనికులు గట్టిగా బుద్ధి చెబుతారని తెలిపారు.

# గణనాధుని సేవలో ఏపీ రిటైర్డ్ హైకోర్టు జడ్జి శేష సాయి

కాణిపాకం, జులై 13 స్వర్ణ సాగరం



గణనాథుని సేవలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి శేష సాయి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి శేష సాయి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం డిఇఓ సాగర్ బాబు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, కాణిపాకం ఇన్చార్జి ఎస్.ఐ చిరంజీవి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# కాణిపాక స్వామి వారి ని దర్శించుకున్న తేజ్ భరత్ ఐఏఎస్



కాణిపాకం ,జులై 13 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి వారిని దర్శించుకున్న ఐ.ఏ.ఎస్ తేజ్ భరత్ . కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెప్మా డిపార్ట్మెంట్ మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ , ఐ.ఏ.ఎస్ స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్ర బాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

# కేరింతలతో అలరించిన ఆదివారం..




కనిగిరి స్వర్ణ సాగరం జూలై 13

కనిగిరి పట్టణంలో కాకి పిచ్చుక పాఠశాల నందు చిన్నారులు ఆదివారం ఆటలు పాటలు పాడి ఉత్సాహంగా హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ చిన్నారులచే గురిచేసి గ్లాసులను కొట్టుట, గోలీలాటలు, వైకుంఠపాళీ, చదరంగం ఆటలను ఆడించి ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఒక మంచి ఆలోచన, పేరును చూసి ఎగతాళి చేయరాదు అనే కథలను చెప్పి అందులో నీతిని చిన్నారులకు బోధించినారు. చిన్నారులతో పేపర్తో కళాకృతులు, పొడుపు కథలు అడిగి వారిని అలరించినారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు





ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 13

మండలంలోని పల్లిపాడు గ్రామంలోనిపినాకినిజి సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం లో ఆదివారంసర్వమత ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం. దయాకర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు, ఆశ్రమ స్థల దాత పోనక.కనకమ్మ విగ్రహానికి గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# యాక్సిడెంట్ కు గురైన బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం స్వర్ణ సాగరం

ద్వారకాతిరుమల మండలం లక్ష్మీనగర్ వద్ద ఆటోని ఢీకొన్న కార్ ఆటో తిరగబడి, ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయినవి ఆ సమయంలో అటుగా వెళుతున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెంటనే బాధితులను పరామర్శించి 108 వాహనంలో దగ్గరుండి ఆసుపత్రికి పంపిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆస్పత్రిలో డాక్టర్లకు ఫోన్ చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం ఎమ్మెల్యే చొరవతో సకాలంలో ఆసుపత్రికి చేరి మెరుగైన వైద్యం పొందుతున్న బాధితులు

# కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న APSRTC ఉపఅధ్యక్షులు,పిఎస్ మునిరత్నం





స్వర్ణ సాగరం కుప్పం న్యూస్

లికుప్పం నియోజకవర్గం కుప్పం మండలం కంగుంది లో 145 బూత్ లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# తెలుగు భాషా కృషికి యువశ్రీ మురళికి సత్కారం



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

కర్నూలు వేదికగా శని, ఆదివారం రెండు రోజుల పాటు జరిగిన తెలుగు భాషా పరిరక్షణ సదస్సులో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ మరియు తిరుపతి వేదికగా జరిగిన తెలుగు భాషోద్యమం, భాషా పరిరక్షణ, భాషాభివృద్ధి , ప్రస్తుతం తెలుగు భాష కోసం చేస్తున్న కృషికి గాను తిరుపతి జిల్లా ప్రతినిధిగా సదస్సులో పాల్గొని భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన వవిషయాలను పంచుకున్నందుకు మాజీ మంత్రివర్యులు టి.జి.వెంకటేష్ గారు చేతుల మీదుగా తెలుగు తల్లి జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రశేఖర్ కల్కూర, శర్మ, పార్వతిదేవి, ఓబులయ్య తదితరులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు భాషోద్యమ నేతలు , కవులు, రచయితలు పాల్గొన్నారు

# ఎస్సై శ్రీకాంత్ ను కలిసిన బిజెపి నాయకులు



స్వర్ణ సాగరం ఓజిలి జూలై 13:

మండల కేంద్రమైన ఓజిలి ఎస్సై కే. శ్రీకాంత్ ను ఆదివారం ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్, మాజీ బిజెపి అధ్యక్షులు ఆరుమూళ్ళ వరప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని ఎస్ఐకి తెలియజేశారు.

# సబ్ స్టేషన్ పనులు పరిశీలన





## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 13

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు నూతన విధ్యుత్ సబ్ స్టేషన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డు లో 33/11KVవిధ్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయుటకు SE కట్టా వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ లో ఓల్టేజ్ విధ్యుత్ సమస్య లేకుండా 380.00లక్షలతో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుతో కనిగిరి మున్సిపాలిటీ పరిశ్రమలకు జగనన్న కాలనీ తదితర ప్రాంతాలకు విధ్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.నూతన విధ్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపనకు మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, డోలా వీరాంజనేయ స్వామి,పాల్గొంటారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



పెళ్ళకూరు స్వర్ణసాగరం జూలై 13.

ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్ర రెడ్డి వెల్లడించారు. ఆదివారం తాల్వాయిపాడు పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లెజనులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా యువత శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కలిసేటి నరసింహులు, నాయకులు సతీష్, పృధ్వీ రాజు, ఎద్దల రామకృష్ణారెడ్డి, నరసయ్య, కొమ్మ తొట్టి కైలాష్, భరత్ కుమార్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నడూ లేని ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్న కోవూరు ఎమ్మెల్యే.. అనపల్లి ఉదయ భాస్కర్..



కొడవలూరు, స్వర్ణ సాగరం జులై 13 :

నార్త్ రాజుపాలెం వి సి ఆర్ అతిథి గృహం నందు వైసిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపల్లి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గత కొన్ని రోజులుగా ప్రసన్నకుమార్ రెడ్డి పై రౌడీషీటర్ల చేత మీడియా సమావేశాలు నిర్వహిస్తూ ప్రసన్నకుమార్ రెడ్డిని తిట్టిస్తూ ఆనందం గడుపుతున్నారని అన్నారు, నెల్లూరు జిల్లాలో ఎన్నడూ లేని ఫ్యాక్షని కోవూరు నియోజక వర్గం కి తీసుకు వచ్చిన ఘనత వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కె దక్కుతుందని అన్నారు, ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై 200 మంది ఎమ్మెల్యే మనుషులు దాడి చేసి ఒక్క వస్తువు లేకుండా కనీసం కూర్చోవడానికి కూడా వీలు లేకుండా చేశారని దానికోసమే బయట శ్యామ్యాన్ల వేసి ఇంటికి వచ్చిన కార్యకర్తలకు టిఫిన్లు భోజనాలు పెడుతున్నాడే తప్ప,రాజకీయ స్వలాభాల కోసం కాదని అన్నారు, రాష్ట్ర స్థాయి నాయకుల గురించి మాట్లాడే అర్హత ఎంపీటీసీ రాజాకి లేదని వాపోయారు, ఎవరైనా మీడియా ముందు విమర్శించేటప్పుడు వారి స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని అన్నారు,రోజుకో మండలంలో గుండాల చేత,రౌడీ షీటర్ల చేత ప్రెస్ మీట్ లు నిర్వహించి మమ్మల్ని రెచ్చగొట్టడం సమన్యసం కాదని హెచ్చరించారు,ఇలాంటి వ్యక్తులకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సీఐ ఖాజావలి



కనిగిరి స్వర్ణ సాగరం జులై 13

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.కనిగిరి కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తో కలిసి సీఐ ఖాజా వలి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపోందించడంతో వాతావరం సమతుల్యం సాధ్యమవుతుందని చెప్పారు. కాలుష్యం తగ్గి సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

# కోలాహలంగా లయన్స్ క్లబ్ ఇన్స్టాలేషన్

## ప్రెసిడెంట్ గా డా.తమీమ్...

## లయన్స్ సేవలు అమోఘం: దశరథరెడ్డి, సీఐ సోమశేఖర్ రెడ్డి

వి.కోటస్వర్ణ సాగరం జూలై 13:

చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలతో సమాజసేవ చేస్తున్న అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సంస్థ 2025–26 సేవా సంవత్సరానికి క్రొత్త నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఆదివారం ఉదయం స్థానిక పీ ఎమ్ ఆర్ కల్యాణమండపంలో జరిగిన ఇన్స్టాలేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మాక్స్ పరస్పర మహిళా సంస్థ అధినేత డా.జి దశరథ రెడ్డి, సీఐ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇండక్షన్ ఆఫీసర్ గా భానుమూర్తి రెడ్డి ,ఇష్టాలేషన్ ఆఫీసర్ గా చంద్రా హెచ్ రెడ్డి, భాస్కర్ , రాజారెడ్డి, జి ఈ టీ మెంబర్ డా.ఎంసీ సురేంద్ర గౌడ ,జడ్సీ ఆర్ ధీరజ్ ,కే గంగాధర్ , మురుగేష్ ,లక్ష్మణ్ చౌదరి , నూతన అధ్యక్షుడు డా.ఏ కే తమీమ్ ఖాన్ , కార్యదర్శి ఇంద్రేష్ యాదవ్ ,కోశాధికారి సయ్యద్ సాదత్ ,వైస్ ప్రెసిడెంట్ –1 తుకారామ్ ,వైస్ ప్రెసిడెంట్–2 డా.ఎస్ఆర్ దామోదర్ రెడ్డి, డా.పి నాగభూషణం,




నాగరాజేంద్రలతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు, సర్వీస్ కమిటి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఎన్ ఆర్ లోకేష్ ,మెంబర్షిప్ కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రమేష్ బాబు ,నూతన లయన్ సభ్యులు పాల్గొన్నారు. జడ్సీ ధీరజ్ ఆధ్వర్యంలోని పాలకవర్గం గత సంవత్సరం చేసిన సేవా కార్యక్రమాలు, జమాఖర్చుల నివేదికలు వివరంగా సభ్యులకు సమర్పించారు. అనంతరం 317–ఈ డిస్ట్రిక్ట్ పెద్దల చేతుల మీదుగా నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమ%శీ% కోలాహ లంగా జరిగింది. ముఖ్య అతిథులైన దశరథ రెడ్డి సభ్యులకు సమాజంలో సేవాభావం ప్రాముఖ్యతను వివరించారు. సీఐ మాట్లా డుతూ లయన్స్ క్లబ్ సేవలు అమూల్యమని విద్యార్థులకు ఉపయోగపడే కౌన్సిలింగ్ ,క్రీ డా కార్యక్రమాలను ,చెడు అలవాట్లపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా తమీమ్ చేతులమీదుగా పట్టణ శివార్లలో చి రు దుకాణదా రులకు గొడుగులు, మండ లంలో అత్యుత్త మ ప్రతిభ కనబరిచిన ఆరుమంది విద్యార్థు లకు ప్రోత్సాహ కంగా నగదు పంపిణి చేశారు. తమీమ్ మా ట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష భాద్యతలు అప్పగి ంచినం దుకు ధన్యవాదాలు తెలుపుతూ, నెలలో మూడు సే వా కార్యక్రమాలతో పాటు విద్యా ,వైద్య ,క్రీడా ,చెట్లు నాటే కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు.

# కీ.శే.బూచేపల్లి కమలాకర రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల







కనిగిరి స్వర్ణ సాగరం జూలై 13

కీ.శే.బూచేపల్లి కమలాకర రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి లోని బూచేపల్లి వెంకాయమ్మ–సుబ్బారెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం మరియు అన్నదాన కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి బూచేపల్లి వెంకాయమ్మ మాజీ మంత్రివర్యులు సంతనూతలపాడు ఇంచార్జి మేరుగ నాగార్జున ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి గార్ల తో కలిసి కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బూచేపల్లి కమలాకర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,దివికేగిన కమలాకర్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.పార్టీ నాయకులతో కలిసి ఉచిత కంటి వైద్య శిభిరంలో పలువురికి మం దులు పంపిణీ చేశారు.మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్. రాజశేఖర రెడ్డి మరి యు మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గుంటక తిరుపతిరెడ్డి మడతల కస్తూరి రెడ్డి ,ఓకే రెడ్డి ,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి ,కటికల వెంకటరత్నం డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వర రెడ్డి ,పోలక సిద్ధారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

# రాయుడు మృతిపై జ్యుడిషియల్ విచారణ జరపాలి, -జనమాల గురవయ్య

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తిలోని జనసేన నేతల చేతిలో హత్యకు గురైన వినుత కోట కారు మాజీ డ్రైవరు సీహెచ్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాయుడు హత్యకు బలమైన రాజకీయ కారణాలు ఉండొచ్చని గురవయ్య అభిప్రాయపడ్డారు. 2019నుంచి తమ వద్ద ఎంతో నమ్మకంగా ఉన్న రాయుడును జనసేన నేతలు ఎందుకు హత్య చేశారో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాయుడు హత్యకు వ్యక్తిగత కారణాలా.. లేక రాజకీయ కారణాలో విచారణ అధికారులు తేల్చాలన్నారు. ఈ హత్య వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని గురవయ్య డిమాండు చేశారు. అదేవిధంగా రాయుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నేతల వద్ద పని చేసే పేదవారికి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జనమాల గురవయ్య కోరుకున్నారు.

# మేక పిల్ల రమణమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన వైఎస్ఆర్సిపి నేతలు

స్వర్ణ సాగరం -తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లోని కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన మేక పిల్ల రమణమ్మ కన్నుమూయడంతో, ఆమె మృతదేహానికి ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రద్ధాంజలి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో, ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు సూచనల మేరకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం స్వయంగా హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందజేయడానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల గౌరవం లేని మీరు ఆరుసార్లు ఎలా ఎమ్మెల్యే అయ్యారో అనే భ్రమలో కోవూరు ప్రజలు ఉన్నారు ప్రసన్న..



విడవలూరు, స్వర్ణ సాగరం జులై 13 :

వావిళ్ళ పంచాయతీ నందు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు మాట్లాడుతూ మొన్నటిదినం మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. మహిళలంటే అంత చులకనా నీకు జగన్మోహన్ రెడ్డి ఏమన్నా పట్టా ఇచ్చారా మహిళలను తిట్టమని అంటూ ప్రసన్న కుమార్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, మరొకసారి కోవూరు ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రస్థాయిలో మహిళలు తగు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ అడపాల శ్రీధర్ రెడ్డి, కొమ్మి శ్రీధర్ నాయుడు, దూది విజయ రాఘవన్, బెల్లంకొండ శ్రీధర్, ఓగు నాగేశ్వరరావు, శివ,పల్లం శేషమ్మ,మండల నాయకులు,కార్యకర్తలు, విపిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షుల రేసులో యువనేత..

### -అధిష్టానం పరిశీలనలో పైనేని మురళి ..?

### - ఏకగ్రీవం కోసం

### సమాలోచనలు చేస్తున్న అధిష్టానం!

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (జూలై 13)

ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష రేసులో పైనేని మురళి ముందున్నట్లు గత నాలుగు నెలల పనితీరును బట్టి తెలుస్తుంది. ఈ క్రమంలో ఇప్పటికే అధిష్టానానికి పైనేని మురళి పేరు వెళ్లినట్లు పార్టీ వర్గాలు భావిస్తోంది . మండల అధ్యక్ష పదవికి పలువురు సీనియర్లు సిటిజన్ ముందుకు వస్తున్న తరుణంలో అధిష్టానం అధిష్టానం మాత్రం యువనేతకి పార్టీ పగ్గాలు ఇచ్చి... రానున్న ఎన్నికల్లో లోకేష్ బాబుకు చేయూతనిస్తే బాగుంటుందని సమాలోచనలు చేస్తుంది. పలు గ్రూపులుగా



ఉన్న సీనియర్లలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పార్టీలో సంకేతాలు ఇవ్వడం జరిగింది. సీనియర్లకు పార్టీ అధ్యక్ష పదవి కట్టబెడితే, మరో వర్గం పార్టీకి దూరమయ్యే అవకాశం ఉంటుందని అధిష్టానం భావిస్తోంది. అదే యువ నాయకుడును నియమిస్తే... పార్టీకి ఎంత మేరకు ఉపయోగపడతారనే .. సందేహం... అటు ఎమ్మెల్యే... ఇతర సీనియర్ నేతలతో పాటు కార్యకర్తలు కూడా మచ్చలేని యువ నేతపైనే మొగ్గు చూపే అవకాశాలు ఉందని తెలుస్తోంది. మండలంలో సీనియర్ నేతలతో పాటు, ప్రతి వర్గం నుంచి యువ నేత, గతంలో నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులుగా వ్యవహరించారు. పార్టీలో క్రియాశీలకంగా యువత కోసం పనిచేశారు. ఇలాంటి తరుణంలో పార్టీ అధ్యక్షుడిగా యువ నేత అయిన పైనేని మురళి కి అవకాశం ఇస్తే... పార్టీ ఏక తాటిపైకి రావడమే కాకుండా ... వర్గ పోరు తప్పుతోందని ఎమ్మెల్యేతో పాటు,, పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు గుసగుసలు వినబడుతోంది. తాటిపైకి రావడమే కాకుండా ... వర్గ పోరు తప్పుతోందని ఎమ్మెల్యేతో పాటు,, పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు గుసగుసలు వినబడుతోంది.

# సుపరిపాలన తొలి అడుగులో ఎస్సీవీ నాయుడు పర్యటన



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలోని కత్తి వారి కండ్రిగ, బసవన్నగుంట గ్రామాల్లో ఆదివారం “సుపరిపాలన తొలి అడుగు” కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి. నాయుడు పాల్గొన్నారు.ప్రజలతో మమేకమై ఇంటింటికీ వెళ్లిన నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు కలిసొస్తున్నాయా అనే విషయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లికి వందనం, వృధాప్య పింఛన్, గ్యాస్ సబ్సిడీ, సబ్బండ వర్గాల రుణ సౌకర్యాలు వంటి పథకాల వల్ల ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పాలన మార్గసూచులు సక్రమంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి మురళి నాయుడు, టిడిపి యువ నాయకులు ఎస్సి.వి. దిలీప్, ఎస్సి.వి. కిరణ్, సీనియర్ నాయకులు గురు దశరథన్, మోహన్ నాయుడు, గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు, అంజూరు రఘురాం, ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, నారాయణ యాదవ్, చందు తదితరులు పాల్గొన్నారు. ఎస్సి.వి. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

# నియోజకవర్గ టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశం





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 13

మఠంపల్లి,హుజూర్ నగర్ రావిరాల లింగయ్య, తమ్మిశెట్టి శ్రీరాములు ఇరువురి అధ్యక్షతన తెలంగాణ తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఇన్చార్జులు మండల కమిటీలు టౌన్ కమిటీలు గ్రామ కమిటీలు ఎప్పుడో రద్దు అయినా కొంతమంది తామే ఇన్చార్జిలం మండల పార్టీ అధ్యక్షులు టౌన్ పార్టీ అధ్యక్షులు అని చెప్పుకొని తిరుగుతున్నారని వారి వల్ల పార్టీకి పనిచేసే నిజమైన కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని ఇలాంటి వారిపై తెలంగాణ తెలుగుదేశం పార్టీ చర్య తీసుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల అంజయ్య గౌడ్,ఎలక వెంకటేశ్వర్లు గౌడ్ షేక్ అలీ పాతకోటి లింగారెడ్డి కోమ రాజు అంజి తిరుమలగిరి గోవింద్ దొంతగాని సోములు గౌడ్ మర్రి రవీందర్ రెడ్డి పశ సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కనిగిరికి మంత్రివర్యులు నేడే రాక...





కనిగిరి స్వర్ణ సాగరం జూలై 13

కనిగిరిలో అభివృద్ధికి మరో మైలురాయని కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.సోమవారం కనిగిరి గార్లపేట రోడ్డులో 33/11 కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు శంఖుస్థాపనకు రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర సాంఘిక సంక్షేమం,విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ శాఖామాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి ,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు.

# పేదలకు అండగా ఎన్డీయే సర్కార్



### - డా. వై. ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

సమాజమే దేవాలయం %-% ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతాన్ని కేంద్రంగా పెట్టుకుని, అభివృద్ధి మరియు సంక్షేమం అనే ద్వయ లక్ష్యాలతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. వై. ఉమేష్ రావు పేర్కొన్నారు.“సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం–భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి పురపాలక సంఘంలోని 21వ వార్డు పరిధిలోని మంచినీళ్లగుంట ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల అభిప్రాయాలు సేకరించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి 52వ బూత్ ఇన్‌ఛార్జి గాజుల భగత్ ఆధ్వర్యం వహించారు.నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి నాయకత్వంలో గత ఏడాది కాలంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో శాంతి, భద్రతలు కలిగిన సమాజం స్థాపించబడిందని, ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతోందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసినట్లు డా. ఉమేష్ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తిరుపతి పార్లమెంటు సీనియర్ నేత లక్కమనేని మధుబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి. నారాయణ, పార్లమెంటు నాయకుడు మురళీ నాయుడు, సుబ్రహ్మణ్యం, 54వ బూత్ కన్వీనర్ ఆకుల సునీత, ప్రమోద్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# “భారత్ పెట్రోలియం కంపెనీ నిర్లక్ష్యం 'నిండు ప్రాణం 'బలి



### లోతైన గుంతలో పడి విద్యార్థి మృతి

### కంపెనీ నిర్లక్ష్యంపై భగ్గుమంటున్న స్థానికులు

తోటపల్లి గూడూరు మండలం స్వర్ణ సాగరం జూలై 13

భారత్ పెట్రోలియం కంపెనీ నిర్లక్ష్యం కారణంగా లోతైన గుంతలో పడి ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండలంలోని పేదూరు రెవెన్యూ పరిధిలో ముంగల దొరువుగ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఈ గ్రామానికి చెందిన పుల్లూరు దివాకర్(13) తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ప్రమాదవశాత్తు అదుపుతప్పి గుంటలో పడడంతో మృతి చెందాడు. ఇటీవల భారత్ పెట్రోలియం కంపెనీ ముత్తుకూరు మండలం కృష్ణాపట్నం నుంచి హైదరాబాదుకు పైప్ లైన్ మార్గం వేస్తున్నారు. ఈ క్రమంలో ఈ గ్రామంలో పనులు పూర్తయిన తరువాత లోతైన గుంతలను కంపెనీ యాజమాన్యం పూర్తి చేయకపోవడంతో గుంటలో నీరు అధికంగా చేరింది. గుంటలను పూడ్చాల్సినబాధ్యత కంపెనీపై ఉండగా నిర్వాహకులు గుంటల నువదిలేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంకుటుంబీకులు పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేశారు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలిస్తున్నట్లు తెలిసింది.ఈ సంఘటనతో దివాకర్ కుటుంబీకులరోదన వర్ణనాతీతంగా మారిందిఈ కంపెనీ నిర్లక్ష్య వైఖరిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చారు

# తిరుమల ప్రోటోకాల్ వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్



తిరుమల( శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం:( జూలై 13)

గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆదివారం బ్రేక్ దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని తన అనుచరులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి ప్రోటోకాల్ విఐపి దర్శనం పై ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇటీవల తన అనుచరులుగా ఉంటూ నియోజకవర్గం వ్యాప్తంగా ఇంటింటికి సుపరిచిత కార్యక్రమం చేపట్టారు. ఆ కష్టానికి ఫలితమే నేడు వారిని తన వెంట బ్రేక్ దర్శనానికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ క్రమంలో టీటీడీ సెక్యూరిటీ అతిగా స్పందించి నిరాకరించారు. టిటిడి సెక్యూరిటీ నిరాకరణ పై ఎమ్మెల్యే( తను) మాట్లాడడం... రాద్ధాంతం ఎట్లావుతుందని చెప్పారు. ప్రతి ఎమ్మెల్యే వెంట 16 మంది ప్రోటోకాల్ దర్శనంలో వెళ్లొచ్చు అన్నారు. కనీసం ఆరుగురిని పంపడానికి ఇక్కడ సెక్యూరిటీ అతిగా స్పందించారు .ఈ క్రమంలో నా వెంట ఆరుగురు మాత్రమే ఉన్నారని తెలిపాను. అందుకు టీటీడీ సెక్యూరిటీ నిరాకరించింది. నా సిబ్బంది లేకుండా నేను దర్శనానికి వెళ్ళను అని తెలపగా... ఆ తర్వాత నా అనుచరులు కూడా టీటీడీ సెక్యూరిటీ బ్రేక్ దర్శనానికి అనుమతించారు. అంతేకానీ టీటీడీ ప్రోటోకాల్ పై నేను ఎటువంటి ఆపవాదు మాట్లాడ లేదన్నారు. గతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి 500 మంది తీసుకు వెళ్లలేదా, చెవిరెడ్డి 300 మందిని తీసుకు వెళ్లలేదా, రోజా 30 మందిని తీసుకెళ్లి లేదా... దీనంతటికీ లేని ప్రోటోకాల్... నాకే వర్తిస్తుందా అని ఎమ్మెల్యే మంది.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి





### - కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 13

వెలిగండ్ల మండల కేంద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని నేడు మోసపూరితమైన హామీలతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ప్రజలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని అన్నారు అదేవిధంగా జగన్ మోహన్ రెడ్డి ప్రజల పర్యటనకు వెళ్తున్న క్రమంలో ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని వీటన్నింటినీ ప్రజలకు గమనిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు బాబు మోసాలపై వారు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చక పోవడాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,నాగూర్ యాదవ్, వైస్ ఎంపీపీ తాతపూడి పుష్పమ్మ మండల వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు శివరామిరెడ్డి ఆవుల తిరుపతిరెడ్డి తాతపూడి నాని, జైపాల్ బాబు తదితరులు పాల్గొన్నా

# ఆగస్టు 4 నుంచి స్కిట్ లో అడ్మిషన్లు



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

స్థానిక స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 4వ తేదీ నుంచి ఇంజనీరింగ్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమవుతాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్కిట్ కళాశాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. స్కిట్ కు సంబంధించిన రూ. 120 కోట్ల ఆర్థిక లావాదేవీల పైన ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ వచ్చిందని తెలిపారు. త్వరలోనే జీవో విడుదల కానుందని చెప్పారు.

# దివికేగిన కోట.. మృతితో శోకసంద్రంలో సినీ, ప్రేక్షకా భిమానులు

## ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు



చిత్తూరు (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం :(జూలై 13)

లక్షణ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమతో పాటు, అలాగే ఆయన మరణం ప్రేక్షకులనుంచి ఆయన అభిమానులకు తీరని లోటుగా మిగిలిందని, అలాగే కోటా శ్రీనివాసరావు కుటుంబం కు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు. ఈ క్రమంలో ఎంపీ మాట్లాడుతూవైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు అని,నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారని చెప్పారు..తన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని గుర్తు చేశారు.. ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1999లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన,.. ప్రజాసేవతోనూ మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని ఎంపీ తెలిపారు. ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరని లోటని,.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# కోటా శ్రీనివాస రావు మృతి విచారకరం...



## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి

వేంపల్లి :కడప జిల్లా: (శ్రీరంగరాజపురం) (జూలై 13)

విలక్షణ నటుడు,మాజీ శాసన సభ్యుడు కోటా శ్రీనివాస రావు మృతి పట్ల రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు.విలన్ గా,హాస్య నటుడిగా,క్యారెక్టర్ ఆర్టిస్టుగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది.తొమ్మిది నంది అవార్డులు,పద్మశ్రీ అవార్డు పొందారు. అహనా పెళ్ళంట సినిమా లో కోట నటన మరపు రానిది.ఆయన పవిత్రాత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలి.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియ చేశారు.

# అందుకో పదవులు... పోరాటం చేయండి వీర మహిళలు..



## జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర పొన్న యుగంధర్

పాలసముద్రం (శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం :(జూలై 13)

అందుకో పదవులు... ప్రజల్లో పోరాటం చేయండి వీర మహిళలు అంటూ... జనసేన పార్టీలో మహిళలకు ప్రాముఖ్యత స్థానం కల్పిస్తూ.. పలు పదవుల నియామకం చేపట్టిన గంగాధర నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ అడుగులు వేశారు. ఆదివారం మండలంలోని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో ఆయన చర్చించి పలు పదవులు కట్టపెట్టే కార్యక్రమం జరిగింది. సందర్భంగా పూర్ణ యుగంధర్ మాట్లాడుతూఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం.వీర మహిళలకు సముచితమైన స్థానం కల్పించడం.,కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశానుసారం ప్రతీ పంచాయతీకి ముగ్గురు నాయకులును ఎంపిక చేయడం.ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, పాలసముద్రం మండల నాయకులు గోపీనాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చందు, పుల్లూరు సర్పంచ్ పవన్, పెనుమూరు మండలం ఉపా ధ్యక్షురాలు రేణుక, కార్వేటినగరం మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, జనసేన సీనియర్ నాయకురాలు శ్రీలతరెడ్డి, జనసేన నాయకురాలు సుబ్బలక్ష్మి, నియోజకవర్గం సంయుక్త కార్యదర్శి అన్నామలై, జనసేన నాయకులు జవాద్ అల్లి, హుస్సేన్, వెంకటేష్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై మాట్లాడితే తప్పా

## ఎమ్మెల్యే మురళీమోహన్ పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 13

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆదివారం పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, మామిడి రైతులపై వాస్తవాలు మాట్లాడడం తప్పని, మామిడి ధరలు లేక రైతులు లబోదిబో మంటున్న సమయంలో మాజీ సీఎం చిత్తూరు జిల్లాకు రావడం తప్పారైతులకు న్యాయం చేసేందుకు చిత్తూరు జిల్లాకు వస్తామంటే రాకూడదని మాట్లాడడం ప్రజలు గమనించారనివస్తే నేను అడ్డుకుంటాను అని చెప్పిన మీరు ఆరోజు ఎందుకు కనబడకుండా పోయారని ప్రశ్నించినం దుకు నాపైనే బురద జల్లుతారా అని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్ పై విరుచుకుపడ్డాడుమాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 9వ తేదీ పర్యటన తర్వాత ఈరోజు కేజీ ధర 7 రూపాయలు ఎలా పలికిందని, దీనిపై మీరు ఫ్యాక్టరీ వాళ్ళతో లాలూచీ పడలేదా అని మరోసారి కాణిపాకం సత్యానికి సిద్ధమా అని సవాల్ విసిరారు.ఎస్సీ నియోజకవర్గాల్లో మాజీ సీఎం రాకూడదని ఏమైనా చట్టం ఉందా అని, గ్రామాల్లో మా హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో మేము చూపిస్తామని, సంవత్సర కాలంలో మీ అభివృద్ధి ఏంటో ప్రజలు గమనిస్తున్నారని దీనిపై మీరు దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.బంగారుపాలెం లో ఉన్న మార్కెట్ అతి పెద్దది కావడంతో రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానంలో ఉంది కాబట్టి మామిడి రైతులు ఎవరు నష్టపోకూడదని ఉద్దేశంతో ప్రతిపక్ష నాయకుడైన జగన్మోహన్ రెడ్డి రావడం జరిగిందని, ప్రభుత్వం పోలీసుల ద్వారా ఎన్ని ఆంక్షలు పెట్టిన ప్రజలు ఏ రీతిలో స్పందించారనేది ఇప్పటికే రాష్ట్ర కేంద్రాలకు తెలిసి వచ్చిందని తెలిపారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇది జీర్ణించుకోలేక వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఇది ఎంతకాలం జరగదని కేసులు పెట్టిన భయపడకుండా ప్రజలు ఏమాత్రం స్పందించారో రాష్ట్రం మొత్తం చూస్తుందని తెలిపారు.19 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వ్యక్తులను తొలగించిన ఘనత మీ ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు? ఇందులో 6 మంది ఎస్సీ కులస్తులేనని వీరికి ఎందుకు న్యాయం చేయలేకపోయావని ఇవన్నీ మీ దృష్టికి రాలేదా అని మరోసారి ప్రశ్నించారు.పూతలపట్టు మండలంలో ఎస్సీ సర్పంచి పట్ల టిడిపి అగ్ర నాయకుడు దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిని మాలవాన్ని కొడతా నీఇంటికి వచ్చి చంపతా మన్నా నీవు దళితుడువే కద ఎందుకు దళిత నాయకుడుకి సపోర్టు చేయలేదని నీవు ఏమాత్రం స్పందించావని నేను ప్రశ్నిస్తున్నాను అని మీడియా ముందు తెలిపారు.ఇన్ని అరికట్టలేని నువ్వు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై మాట్లాడే అర్హత మీకు ఉందా అని మరోసారి ప్రశ్నించారు

# అంగన్వాడీ టీచర్ల కష్టాలను తీర్చండి

## పోషణ్ ట్రాక్టర్ యాప్ తో అనారోగ్యాల ఫాలు అవుతున్న అంగన్వాడీ టీచర్లు

## ఫేస్ క్యాప్చర్ కాక కుస్తీలు పడుతున్న అంగన్వాడీలు

## ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 13

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు యాప్ లను నిర్వహిస్తున్నాయని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ హెచ్ టి ఎస్ యాప్,కేంద్ర ప్రభుత్వం ఫోషణ్ ట్రాకర్ ఆప్ ఇచ్చి, ఈ యాప్ ల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారని,ఎన్ హెచ్ టి హెచ్ పర్వాలేదు గానీ, పోషన్ ట్రాకర్ యాప్ నిర్వహణ అంగన్వాడీలకు తలకు మించిన భారమైనదని,ఆ యాప్ ఒకసారి ఓపెన్ అయితే ఒకసారి ఓపెన్ కాదని,అది ఓపెన్ కావడానికి రోజుకు ఉదయం గంట సమయం కేటాయించాల్సి వస్తుందని, ఓపెన్ అయిన తర్వాత ఎంతసేపు ఉంటుందో ఎంతసేపు ఉండదో అర్థం కాని పరిస్థితి అని, ఈ యాప్ నిర్వహణ భారంతో అంగన్వాడీ టీచర్లకు బీపీలు షుగర్లు వచ్చి అనారోగ్యాల పాలు అయ్యే ప్రమాదం ఉన్నదని,కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ యాప్ ను రద్దు చేయాలని ఆయన కోరారు.ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఒక యాప్ ఉంటే సరిపోతుందని,అది కూడా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను కొనసాగించి వారి ఇబ్బందులను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారికి కనీస వేతనం కూడా అమలు చేయకుండా నెలకు 13 వేల రూపాయలు వేతనం వేస్తూ 24 గంటలు పని చేపిస్తున్నారని ఆయన అన్నారు.పోషన్ ట్రాకర్ యాప్ లో ఫేస్ క్యాప్చర్ అయితేనే,ఫుడ్ ఇవ్వాల్సి వస్తుందని,ఫేస్ క్యాప్చర్ కావాలంటే లబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,ఒక నెల అయితే ఒక నెల కావటం లేదని,ఏ డిపార్ట్మెంట్లో లేని విధంగా ఐ సి డి ఎస్ లో,ఫేస్ క్యాప్చర్ విధానాన్ని ప్రవేశపెట్టడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. నెలకు లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న వాళ్లు కూడా ఈ ఇబ్బందులు,ఈ టెన్షన్లు పడటం లేదని, వీరి పని భారాన్ని తగ్గించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు. మహిళలని కూడా చూడకుండా వారిపై ఇంత పనిభారం పెంచడం న్యాయం కాదన్నారు.

# అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలి - రైతు సంఘం అధ్యక్షులు రంగయ్య



రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 13

రేణిగుంట మండలంలోని గుత్తువారిపల్లి దళితవాడలో పూర్వకాలము నుంచి పోతున్న రాజ బాటను ఆక్రమించి మూడు కుటుంబీకులు బిల్డింగు మరియు ప్రహరీ నిర్మాణాలు చేపట్టారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని తిరుపతి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రంగయ్య డిమాండ్ చేశారు. 9 మంది విద్యార్థుల పైన నమోదు చేసిన తప్పుడు కేసులును ఎత్తివేయాలని లేనిచో గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. అదేవిధంగా అక్రమ కట్టడాన్ని తొలగించాలని లేని యెడల త్వరలో పెద్ద ఎత్తున ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేపడతామని తెలిపారు.

# పేటలో సుపరిపాలన తొలి అడుగు



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట జూన్ :

కూటమి ప్రభుత్వం ఏడాది పాటు రాష్ట్రం లో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గురించి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయడం కోసం వాడ వాడల నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది,ఈ కార్యక్రమం లో భాగంగా సూళ్లూరుపేట పట్టణంలోని సాయినగర్ లో శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి వారికి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అడిగి తెలుకున్నారు,అలాగే ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు,ఈ సందర్భముగా శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధక్షులు ఆకుతోట రమేష్ అద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో వాడ వాడల శాసనసభ్యురాళ్లుకు మహిళలు పూలమాలలు వేసి హారతులిచ్చి ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు,పెద్ద సంఖ్యలో మహిళలు,టీడీపీ నేతలు ఎమ్మెల్యే వెంట నడిచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి నిండుదనం తీసుకువచ్చారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షలు పచ్చవ మాధవ నాయుడు, ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి,టీడీపీ నేతలు పోలూరు శ్రీనివాసులు, ఇవి.సురేష్,సాయినగర్ బూత్ ఇంచార్జి పట్టుపల్లి రాజశేఖర్,శరవణ, గిరిరాయల్,జోగేశ్వర్ రావు,సుధాకర్ బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామవరపుకోట, ఉప్పలపాడులో "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలోఎంపీ పుట్ట మహేష్



కామవరపుకోట, స్వర్ణ సాగరం

గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.866 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కామవరపుకోట, ఉప్పలపాడులో "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి ఆదివారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది అధికారంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకం, యువతకు ఉద్యోగాల కల్పన, రైతు సంక్షేమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని ఎంపీ తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చింతలపూడి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఎంపీ వివరించారు.

# బికినీలో.. మన్మథుడు అన్ను అందాల విందు

‘తాగితే కదా.. నచ్చుతుందో లేదో తెలిసేది... అంటూ మన్మథుడు సినిమాలో మృదు మధుర స్వరం, అమాయకత్వంతో ఆకట్టుకున్న అన్ను ఇప్పుడు మాత్రం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో గ్లామర్ షోతో నెట్టింట రచ్చ చేస్తోంది. రెండు దశాబ్దాల క్రితం నాగార్జున మన్మథుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చి చేసిన రెండు మూడు సినిమాలతోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ తెచ్చుకున్న ఈ నటి ఆ చిత్రం తర్వాత ప్రభాస్‌తో రాఘవేంద్ర, తమిళంతో ప్రశాంతో ఓ సినిమా తెలుగులో గెస్ట్ పాత్రల్లో మాత్రమే నటించిన ఈ ముద్దుగుమ్మ ఆపై రీర్ ఊపందుకుంటున్న సమయంలోనే పెళ్లి చేసుకుని విదేశాలకు వెళ్లి పోయింది. ఇటీవల సందీప్ కిషన్, రావు రమేశ్ మజాకాతో తిరిగి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ మూవీ అంతగా విజయవంతం కాకపోవడంతో ఏవైనా ఛాన్సులు వస్తే వస్తా అన్నట్లు విదేశాలకు తిరిగి వెళ్లిపోయింది. అయితే పెళ్లై ఇద్దరు పిల్లలున్నా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది. తాజాగా తన భర్త , పిల్లలతో కలిసి దుబాయ్ ట్రిప్‌కు వెళ్లిన ఈ భామ అక్కడ ఓ ఖరీదైన హొటల్‌లో బస చేసి, స్విమ్మింగ్ పూల్‌లో సేద తీరుతూ అందాలు ఆరబోస్తూ అభిమానులకు సడన్ షాక్ ఇచ్చింది. ఆ ఫొటోలు చూసిన వారంతా అన్నును ఇంత హాట్‌గా ఎన్నడూ చూడలేదంటు కామెంట్లు చేస్తున్నారు. సినిమాల్లోనూ ఎప్పుడూ అందాల ప్రదర్శణ చేయని ఈ బ్యూటీ ఇప్పుడేంటీ ఇంతగా గ్లామర్ ట్రీట్ ఇస్తుందంటూ అనుకుంటున్నారు.





## క్లీవేజ్ అందాలతో విష్ణు ప్రియ రచ్చ

# సెన్సార్ పూర్తి చేసుకున్న ‘మై బేబీ’ జూలై 18న గ్రాండ్ రిలీజ్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన ‘డి.ఎన్.ఎ’ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని ‘మై బేబి’ పేరుతో ఈనెల జూలై 18న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. గతంలో ‘ప్రేమిస్తే’, ‘జర్నీ’, ‘షాపింగ్ మాల్’, ‘పిజ్జా’ వంటి 15 విజయవంతమైన చిత్రాలను నిర్మాతగా అందించిన సురేష్ కొండేటి, డిస్ట్రిబ్యూటర్‌గా 85కు పైగా సినిమాలను విడుదల చేశారు. ‘మై బేబి’ ఆయన నిర్మాణంలో వస్తున్న 16వ చిత్రం. ఈ సినిమా కూడా భారీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధర్వ మురళి మరియు నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వం వహించారు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన ఒక దుర్ఘటన ఆధారంగా ఈ కథ రూపొందిందని చిత్ర బృందం తెలిపింది. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో కూడిన భావోద్వేగభరితమైన కథాంశం ఈ సినిమా ప్రత్యేకత అని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్.కె. పిక్చర్స్ ద్వారా విడుదల చేయనున్నారు. సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరించారు.






# బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? పీలింగ్స్ సింగర్ ఆన్సరిదే!

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 మూవీలో వస్తుండాయి పీలింగ్స్ పాట ఎంత సెన్సేషన్ అయిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ పాట కోసం సినిమా ఇండస్ట్రీలోని టాప్ సింగర్స్‌ను కాదని జానపద గాయని దాస లక్ష్మితో పాడించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం గన్నోర గ్రామానికి చెందిన లక్ష్మి చిన్నప్పటినుంచే ఫోక్ సాంగ్స్ పాడుతుండేది. పలు పాటల ప్రోగ్రామ్స్‌లోనూ పాల్గొనేది. యూట్యూబ్ వల్ల లక్ష్మి చాలా పాపులర్ అయింది.

**పుష్ప 2లో ఛాన్స్**

తిన్నా తీరం పడుతలే.. కూసున్నా తీరం పడుతలే.., ఆనాడేమన్నంటినా తిరుపతి.. నిన్ను ఈనాడేమన్నంటినా తిరుపతి వంటి పాటలు ఆమెకు బోలెడంత పేరు తెచ్చిపెట్టాయి. ఇంకేముంది, దర్శకుడు సుకుమార్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్.. లక్ష్మి టాలెంట్ గురించి తెలుసుకుని వెంటనే పుష్ప 2లో ఛాన్స్ ఇచ్చారు. అలా ఆమె వస్తుండాయి పీలింగ్స్ పాట పాడింది. అంతకుముందు బ్యాచ్ మూవీలో ఓ పాట, దసరాలో ధూమ్ ధామ్ దోస్తాన్ సాంగ్ పాడింది.

**బిగ్‌బాస్ నుంచి ఆఫర్ వస్తే..**

బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? అన్న ప్రశ్నకు లక్ష్మి తాజాగా ఇలా స్పందించింది. బిగ్‌బాస్ షోకి వెళ్లాలన్న ఆలోచనే రాలేదు. ఎందుకంటే నా భర్త, ఏడాదిన్నర పిల్లాడే నా ప్రపంచం. వారిని విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లలేను. బాబు ఇంకా చిన్నవాడు కాబట్టి దుబాయ్, మస్కట్ వంటి దేశాల్లో మూడు, నాలుగు రోజుల ప్రోగ్రామ్స్ ఉంటేనే వెళ్లలేకపోతున్నాను. నేను బిగ్‌బాస్ షో చూస్తూ ఉంటాను. ఒకవేళ ఛాన్స్ వస్తే వెళ్లడానికి ప్రయత్నిస్తాను అని లక్ష్మి చెప్పుకొచ్చింది.



# శ్రీకృష్ణ దేవరాయ బయోపిక్‌లో రిషబ్ శెట్టి?

కాంతార సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు రిషబ్‌శెట్టి ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లను ఓకే చేస్తున్నాడు. ఇప్పటికే కాంతార ప్రీక్వెల్‌ను తెరకెక్కిస్తున్న రిషబ్ మరోవైపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ పాత్రలో రాబోతున్న ఒక సినిమాలో నటించబోతున్నాడు. అయితే ఈ రెండు ప్రాజెక్ట్‌లే కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రిషబ్ శెట్టి చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అశుతోష్ గోవారికర్‌తో కలిసి రిషబ్ ఒక భారీ చారిత్రక చిత్రంలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆంధ్ర భోజుడు, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కబోతుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. “పానిపట్”, “జోధా అక్బర్”, “మొహెంజోదారో”, “లగాన్” వంటి హిస్టారికల్ చిత్రాలను తెరకెక్కించిన అశుతోష్ గోవారికర్ శ్రీకృష్ణదేవరాయలు బయోపిక్ తీస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.